

సోమశిలలో 55.338 టీఎంసీలు
సోమశిల: జలాశయంలో శనివారం సాయంత్రానికి 55.338 టీఎంసీలు ఉన్నాయి. జలాశయం నుంచి పెన్నార్‌డెల్టాకు 200, ఉత్తరకాలువకు 403, దక్షిణ కాలువకు 50, కండలేరుకు 300 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నారు.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రాములు)	రూ.61,350
22 క్యారెట్ల ఆర్నమెంట్ (1 గ్రా)	రూ.5,480
3 శాతం జీఎస్టీతో..	రూ.5,644
నవర (8 గ్రా)	రూ.45,152

వాతావరణం
గరిష్టం/కనిష్టం 34.4 /26.0
వాతావరణంలో తేమ 76 శాతం ఉంది. జిల్లావ్యాప్తంగా ఆదివారం ఎండ, ఉక్కపోత పెరుగుతాయి. జిల్లాలో ఒకటి రెండు చోట్ల చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

రంజాన్ వేళలు

ఇఫ్తార్	సహర్
ఆదివారం (సా)	సోమవారం (ఉ)
6.22	4.49

అభివృద్ధికి గేట్‌వే

ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పోర్టు ఆధారిత అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. పోర్టు కనెక్టివిటీ రహదారుల నిర్మాణంతో కార్గో సేవలు పుంజుకోనున్నాయి. కృష్ణపట్నం పోర్టు నుంచి జాతీయ రహదారులతో అనుసంధానం చేయడం వల్ల ఎగుమతులు, దిగుమతులు ఊపందుకోనున్నాయి. సాగరమాల ప్రాజెక్ట్ పూర్తయితే పరిశ్రమల స్థాపన జరిగి జిల్లా అభివృద్ధికి గేట్‌వేగా మారనుంది.



చిల్లకూరు క్రాస్ రోడ్డు వద్ద రహదారి విస్తరణకు భూపరిశీలన చేస్తున్న దృశ్యం (ఫైల్)

- పోర్టు కనెక్టివిటీతో రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు
- సుమారు రూ.7,270.68 కోట్లతో 253 కిలోమీటర్ల రోడ్లు
- పోర్టు ఆధారిత అభివృద్ధి దిశగా ముందడుగు
- మరింత విస్తృతం కానున్న కార్గో సేవలు

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: కృష్ణపట్నం పోర్టు పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రవేశపెట్టిన సాగరమాల ప్రాజెక్ట్‌తో జిల్లా రూపురేఖలు మారనున్నాయి. మరోవైపు నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న ఏపీఐఐసీ ఆధ్వర్యంలో సంయుక్త భాగస్వామ్యంతో పరిశ్రమల స్థాపనకు అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే నిధులతో సకల సదుపాయాలు సమకూర్చి పరిశ్రమలు ఏర్పాటు చేస్తారు. ఈ ప్రాజెక్ట్‌లో దాదాపు రూ.35 వేల కోట్లు పెట్టుబడి పెట్టే అవకాశం ఉంది. అక్కడ పరిశ్రమల స్థాపన జరిగితే సుమారు రెండు లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయి. కృష్ణపట్నం నోడ్ పరిధిలో గ్రామాల రూపురేఖలు మారిపోనున్నాయి. అలాగే కృష్ణపట్నం నుంచి నెల్లూరు - నాయుడుపేట ప్రాంతాల్లో ప్రధాన జాతీయ, రాష్ట్ర రహదారులను అనుసంధానం చేస్తూ గ్రీన్‌ఫీల్డ్ రహదారులను కూడా నిర్మించనున్నారు.

రూ.7,270.68 కోట్లతో..

జిల్లాలో కృష్ణపట్నం పోర్టు నుంచి నాలుగు లేన్లు, ఆరు లేన్ల రహదారులు అండర్ పాస్‌తో కలిపి 253 కిలోమీటర్ల పొడవున సుమారు రూ.7,270.68 కోట్లతో నిర్మించనున్నారు. ఇప్పటికే ఒక ప్రాజెక్ట్‌కు సంబంధించి 60 శాతం పనులు సైతం పూర్తి చేశారు. మూడు రహదారులు డీపీఆర్ పూర్తి చేసి ప్రారంభ దశలో ఉన్నాయి. మరో రెండు రహదారులకు డీపీఆర్‌ను రూపొందిస్తున్నారు. డీపీఆర్‌ను ఖరారు చేసిన తర్వాత టెండర్ల ప్రక్రియ చేపడతారు. మరో ఏడాదిన్నరలో ఈ రహదారి నిర్మాణం పూర్తిచేయాలని జాతీయ రహదారుల సంస్థ భావిస్తోంది. ఈ రోడ్ల నిర్మాణం కోసం భూసేకరణ తదితర విషయాలను రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ పర్యవేక్షిస్తోంది.

లక్ష్యం దిశగా..

ఇతర దేశాల ఎగుమతి, దిగుమతులకు కృష్ణపట్నం పోర్టును గేట్‌వేగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. ఈ రోడ్ల కనెక్టివిటీ వల్ల తక్కువ సమయంలో తక్కువ ఇంధన వ్యయంతో ఎగుమతులు, దిగుమతులు చేసుకోవడం వల్ల ఖర్చులు తగ్గుతాయని ప్రభుత్వం భావిస్తోంది. తద్వారా అటు రాయలసీమ, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు కూడా కార్గో సేవలకు మార్గం సుగమం అవుతుంది.

ప్రగతి సాధించేందుకే అభివృద్ధి పనులు

జిల్లా ప్రగతి సాధించేందుకే కేంద్రం ప్రవేశపెట్టిన భారతమాల, సాగరమాల ప్రాజెక్ట్‌లతో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నారు. అందులో భాగంగానే 6 లేన్లు, 4 లేన్ల రహదారుల నిర్మాణం, పోర్టు సమీపంలో శ్రీసిటీ తరహాలో పారిశ్రామిక హబ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. వీటి ఏర్పాటు కోసం పూర్తిగా కేంద్రం నిధులు సమకూర్చనుంది.

– గంగాధర్,
జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్, ఎన్‌హెచ్‌ఏ

రహదారులు ఇవే

రోడ్డు	పొడవు(కి.మీ.)	వ్యయం(రూ.కోట్లలో..)	ప్రస్తుత దశ
రామదాసు కండ్రిక నుంచి పోర్టు వెస్ట్ గేట్ వరకు (6 లేన్లు)	34.86	రూ.1254.16	60 శాతం పనులు పూర్తి
చిల్లకూరు క్రాస్‌రోడ్ నుంచి పోర్టు సౌత్ గేట్ వరకు (6 లేన్లు)	36.65	రూ.964.24	ప్రారంభ దశలో ఉంది
ముత్తుకూరు మండలం మల్లూరు నుంచి తమ్మినపట్నం వరకు (4 లేన్లు)	15.95	రూ.609.73	టెండర్ పూర్తి
నాయుడుపేట నుంచి తూర్పుకనుపూరు వరకు (6 లేన్లు)	34.88	రూ.142.55	పనులు ప్రారంభ దశ
నెల్లూరు సిటీ నుంచి కృష్ణపట్నం పోర్టు నార్త్ గేట్ వరకు (4 లేన్లు)	22.61	సుమారు రూ.600	డీపీఆర్ దశ
బద్వేలు నుంచి రామదాసుకండ్రిక వరకు (4 లేన్లు)	108.131	సుమారు రూ.3,700	డీపీఆర్ దశ

న్యూస్‌రీల్

ఎన్‌ఎంఎంఎస్ పరీక్షలో కేఎన్నార్ విద్యార్థిని స్టేట్ ఫస్ట్



చరణి

నెల్లూరు(టౌన్): నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షలో కేఎన్నార్ మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎస్. చరణి 180 మార్కులకు గాను 155 సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచినట్లు డీఈఓ గంగాభవాని, ఏపీసీ ఉషారాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని చరణిని అభినందించినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమస్థానంలో నిలిపేందుకు కృషి చేసిన ఆ పాఠశాల హెచ్‌ఎం విజయప్రకాష్, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

డీసీపల్లిలో 824 పొగాకు బేళ్ల విక్రయం



మర్రిపాడు: మండలంలోని డీసీపల్లి పొగాకు బోర్డు వేలం కేంద్రంలో శనివారం 824 పొగాకు బేళ్లను విక్రయించినట్లు వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వేలానికి 834 బేళ్లు రాగా వాటిలో 824 బేళ్లను విక్రయించామని, మిగిలిన 10 బేళ్లలో 2 నోసేల్, 7 నోబిడ్, 1 సీఆర్‌గా గుర్తించామని తెలిపారు. వేలంలో 1,12,051 కిలోల పొగాకును విక్రయించగా రూ.2,22,83,514 వ్యాపారం జరిగింది. గరిష్ట ధర కిలోకు రూ.200 కాగా, కనిష్ట ధర రూ.185 లభించింది.

'పల్లెవెలుగు'లో ప్రయాణం ఉచితం

నెల్లూరు(క్రైమ్): పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పల్లెవెలుగు బస్సుల్లో హాల్ టికెట్ చూపించి పరీక్ష కేంద్రాలకు ఉచితంగా ప్రయాణించవచ్చని ఆర్టీసీ నెల్లూరు 1వ డిపో మేనేజర్ మురళీకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష రోజు మాత్రమే ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంటుందని తెలిపారు. పదో తగరతి పరీక్షలు ఏప్రిల్ 3 నుంచి 18వ తేదీ వరకు జరుగుతాయని, విద్యార్థుల నివాసం నుంచి పరీక్ష కేంద్రం వరకు బస్సుల్లో వారిని ఉచితంగా ఎక్కించుకోవాలని డ్రైవర్లు, కండక్టర్లకు సూచించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలిగించరాదని తెలిపారు.

జిల్లాకు చేరుకున్న 'పది' పరీక్షల ప్రశ్నపత్రాలు

నెల్లూరు(టౌన్): పదో తరగతి పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలు రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయం నుంచి ప్రత్యేక వాహనంలో జిల్లాకు చేరుకున్నాయి. వీటిని బందోబస్తుతో శనివారం స్థానిక పొదలకూరు రోడ్డులోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని స్ట్రాంగ్‌రూంలో భద్రపరుస్తున్నారు. వీటిని జిల్లాలో పరీక్షలు జరగనున్న సెంటర్లకు సమీపంలోని పోలీస్‌స్టేషన్లకు జిల్లా విద్యాశాఖ అధికారులు చేరవేస్తున్నారు. ఇప్పటికే కొన్ని ప్రశ్నపత్రాల బండిల్స్‌ను పంపినట్లు తెలిపారు. మిగిలిన ప్రశ్నపత్రాలను కూడా రెండు రోజుల్లో పంపనున్నారు. వచ్చే నెల 3వ తేదీ నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న విషయం తెలిసిందే.

హక్కులు కాపాడుకుందాం



మాట్లాడుతున్న డీఆర్వో వెంకటనారాయణమ్మ

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): మహిళల హక్కులను కాపాడుకుందామని డీఆర్వో వెంకటనారాయణమ్మ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈ నెల 8 నుంచి 25వ తేదీ వరకు స్థానిక ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో మహిళలకు నిర్వహించిన క్రీడా పోటీలు శనివారంతో ముగిశాయి. చివరి రోజు మెప్మా ఆధ్వర్యంలో పలువురు మహిళలు ఆటపాటల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన విజయోత్సవ సభలో డీఆర్వో మాట్లాడుతూ ఇలాంటి పోటీలు ఐక్యతకు దోహదం చేస్తాయని తెలిపారు. అనంతరం క్రీడా పోటీల్లో పాల్గొన్న మెప్మా సభ్యులకు సెట్నల్ సీఈఓ పుల్లయ్య, మెప్మా పీడీ రవీంద్ర, తదితరులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నగర మేయర్ పొట్లూరి స్రవంతి, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల శాఖ ఏడీ నాగరాజకుమారి, ఐసీడీఎస్ పీడీ సౌజన్య, డీఎస్ఏ కోచ్ యతిరాజ్, టీఎల్ఎఫ్1 హరిత, ఐబీ స్పెషలిస్ట్ వి.అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

మురళీకృష్ణ హోటల్ సీజ్

- ఫ్రీజర్‌లో 80 కేజీల చికెన్ గుర్తించిన ఎంహెచ్‌ఓ
- రూ.లక్ష జరిమానా



నిల్వ ఉంచిన చికెన్‌ను పరిశీలిస్తున్న ఎంహెచ్‌ఓ వెంకటరమణ

నెల్లూరు సిటీ: మురళీకృష్ణ హోటల్‌పై ఆకస్మిక దాడులు నిర్వహించిన నగరపాలక సంస్థ మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ వెంకటరమణ హోటల్‌ను సీజ్ చేసి రూ.లక్ష జరిమానా విధించారు. నగరంలోని మద్రాసు బస్టాండ్ ప్రాంతంలోని మురళీకృష్ణ హోటల్‌లో శనివారం ఎంహెచ్‌ఓ ఆకస్మిక దాడులు నిర్వహించారు. దాదాపు 80 కేజీలు ఫ్రీజర్‌లోని చికెన్‌ను, తేదీలు లేకుండా విక్రయిస్తున్న ఐస్‌క్రీమ్, స్వీట్స్, స్నాక్స్‌ను విక్రయిస్తున్నట్లు గుర్తించారు. హోటల్ యజమానికి రూ.లక్ష జరిమానా విధించారు. ఈ క్రమంలో ఎంహెచ్‌ఓకు, హోటల్ నిర్వాహకులకు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి: మంత్రి కాకాణి

నెల్లూరు(అర్బన్): రాష్ట్రంలో మహిళల ఆర్థిక స్వావలంబనకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలు పథకాలు అమలు చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడో విడత ఆసరా కింద పొదుపు మహిళల బ్యాంకు ఖాతాల్లో శనివారం నగదు జమ చేశారు. ఏలూరు జిల్లా దెందులూరు నుంచి సీఎం ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని స్థానిక కస్తూర్బా కళాక్షేత్రం నుంచి మంత్రి కాకాణితోపాటు జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి, జేసీ కూర్మనాథ్, డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి, మెప్మా పీడీ రవీంద్ర తదితరులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం మూడోవిడత ఆసరా కింద జిల్లాలోని 3,29,815 మంది పొదుపు మహిళలకు రూ.290.17 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. అనంతరం డీఆర్‌డీఏ పరిధిలో 2,67,736 మంది పొదుపు మహిళలకు రూ.237.96 కోట్ల మెగా చెక్‌ను, మెప్మా పరిధిలోని 60,533 మంది పొదుపు మహిళలకు రూ.52.41 కోట్ల మెగా చెక్‌ను అందజేశారు. అనంతరం సీఎం సందేశం కరపత్రాన్ని, స్టిక్కర్లను మంత్రి చేతులమీదుగా ఆవిష్కరించారు.

ఆకట్టుకున్న చిరుధాన్యాల పండగ

ఈ సందర్భంగా కస్తూర్బా కళాక్షేత్రంలో చిరుధాన్యాల పండగను డీఆర్‌డీఏ, మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించారు. చిరుధాన్యాలతో తయారు చేసిన పలు రకాల వంటకాలను ఆయన రుచి చూసి మెచ్చుకున్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సీఎంకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో జేసీ కూర్మనాథ్, బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కృష్ణకిశోర్, కార్పొరేటర్ ఎం.గౌరి, ఐటీడీఏ పీఓ మందా రాణి, మెప్మా పీడీ రవీంద్ర, డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి, డీటీసీ చందర్, ఏపీఎంఐపీ పీడీ శ్రీనివాసులు, సాంఘిక సంక్షేమశాఖ డీడీ వెంకటయ్య, పొదుపు మహిళలు పాల్గొన్నారు.



వైఎస్సార్ ఆసరా మూడో విడత చెక్‌ను లబ్ధిదారులకు అందజేస్తున్న మంత్రి కాకాణి, ఎమ్మెల్సీగా ఎన్నికైన చంద్రశేఖర్ రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ అరుణమ్మ, జేసీ కూర్మనాథ్

మళ్లీ తగ్గిన నిమ్మధరలు



పొదలకూరు యార్డుకు వచ్చిన నిమ్మకాయలు

పొదలకూరు: నిమ్మధరలు తగ్గుముఖం పడుతున్నాయి. నిన్నటి వరకు లూజు బస్తా రూ.7,500 పలికిన ధరలు రెండు రోజుల నుంచి తిరోగమనంలో ఉన్నాయి. ప్రస్తుతం బస్తా రూ.6 వేల నుంచి రూ.6,500 వరకు ధర పలుకుతున్నట్లు వ్యాపారులు తెలిపారు. వేసవిలో ఒక్కసారిగా రూ.1000 వరకు ధరలు తగ్గడంతో రైతులు డీలా పడ్డారు. నిమ్మ ధరలను శాసించే ఢిల్లీ మార్కెట్‌కు వివిధ ప్రాంతాల నుంచి కాయల ఎగుమతులు పెరగడం వల్లనే ధరలు తగ్గుముఖం పడుతున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు.

ఎందుకింత నిర్లక్ష్యం

- గృహ నిర్మాణాలు, రీసర్వే పనులను వేగవంతం చేయండి
- మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

నెల్లూరు(పొగతోట) : 'ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీకి సంబంధించి సంవత్సరాల తరబడి పనులు సాగదీస్తున్నారు.. వీటి విషయంలో ఎందుకింత నిర్లక్ష్యం' అని అధికారులపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. నగరంలోని జెడ్పీ కార్యాలయంలో జేసీ కూర్మనాథ్‌తో కలిసి నేలటూరు, నేలటూరుపాళెం, ఎస్సీ కాలనీ వాసులకు పునరావాసం కల్పించే విషయంపై అధికారులు, ప్రజలతో శనివారం నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఆర్‌అండ్‌ఆర్(రీహ్యాబిటేషన్ అండ్ రెమ్యునరేషన్) ప్యాకేజీకి సంబంధించి రీసర్వే పనులు ఈనెల 31లోపు పూర్తి చేయాలన్నారు. అనంతరం అర్హులను జాబితాలో చేర్చాలన్నారు. జాబితాలో అభ్యంతరాలు ఉంటే పరిశీలించాలన్నారు. ఏప్రిల్‌లోపు తుది జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. 309 గృహాలకు సంబంధించి 55 ఇళ్లు పూర్తయ్యాయని, త్వరలో మరో 53 పూర్తవుతాయన్నారు. మిగిలిన గృహాలను త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు అనుకూలంగా ఉండేలా భూములను సేకరించాలన్నారు. ఆ భూములను చదును చేయడానికి రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణాలకు అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మత్స్యకారులు వేటకు వెళ్లేందుకు అనుకూలంగా తీరానికి దగ్గర్లో భూములను చూడాలన్నారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను త్వరగా పరిష్కరించాలన్నారు. లబ్ధిదారులకు నగదు పంపిణీ విషయంలో అవకతవకలకు పాల్పడే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో నెల్లూరు ఆర్డీఓ మలోల, తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అందరికీ వెన్నుపోటు పొడిచిన చంద్రశేఖర్‌రెడ్డి



ఉదయగిరి : చంద్రశేఖర్‌రెడ్డి దిష్టిబొమ్మతో ర్యాలీగా వెళ్తున్న నేతలు



దుత్తలూరు : చంద్రశేఖర్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న పార్టీ నేతలు

దుత్తలూరు : ఓట్లు వేసిన ప్రజలకు, టికెట్ ఇచ్చిన అధిష్టానానికి వెన్నుపోటు పొడిచిన ఘనత ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ మండల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దుత్తలూరు సెంటర్‌లో చంద్రశేఖర్‌రెడ్డి దిష్టిబొమ్మను పార్టీ శ్రేణులు శనివారం దహనం చేశాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తల్లి లాంటి పార్టీని రొమ్ము గుద్ది ఇతర పార్టీకి ఓటు వేయడం నియోజకవర్గ ప్రజలను అవమానించడమేనన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు చేజర్ల చలమారెడ్డి, ఉండేల గురవారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వాసిపల్లి వెంకటేశ్వరరెడ్డి, నేతలు చంద్రకామేశ్వరరెడ్డి, కె.వెంకటేశ్వరరెడ్డి, సి.వెంకటేశ్వరరెడ్డి, డి.రామకృష్ణారెడ్డి, కె.జయరామిరెడ్డి, సుబ్బరామిరెడ్డి, దయాకర్, వి.కృష్ణారెడ్డి, మాలకొండారెడ్డి, డి.శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- **ఉదయగిరి** : స్థానిక పంచాయతీ బస్టాండ్ సెంటర్‌లో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి దిష్టిబొమ్మను వైఎస్సార్‌సీపీ నేతలు శనివారం దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన తీరును ఖండించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మోది రామాంజనేయులు, మాజీ ఎంపీపీలు చేజర్ల సుబ్బారెడ్డి, నేలటూరి అబ్రహాం, మండల మాజీ ఉపాధ్యక్షుడు బాలినేని శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రజల్లో విశ్వాసం పెరిగేలా పనిచేయాలి

- ఎస్పీ విజయారావు



ఇన్‌స్పెక్టర్ మృతికి మౌనం పాటిస్తున్న పోలీసు అధికారులు

నెల్లూరు(క్రైమ్) : పోలీసు వ్యవస్థ పట్ల ప్రజల్లో నమ్మకం, విశ్వాసం పెంపొందేలా పనిచేయాలని ఎస్పీ సీహెచ్ విజయారావు సిబ్బందిని ఆదేశించారు. స్థానిక ఉమేష్‌చంద్ర మెమోరియల్ కాన్ఫరెన్స్ హాలులో నెలవారీ నేర సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. స్టేషన్‌ల వారీగా గ్రేవ్, నాన్‌గ్రేవ్, పోక్సో, ఎస్సీ, ఎస్టీ, మహిళల కేసులపై ఆరాతీశారు. కేసుల పెండెన్సీకి ఉన్న కారణాలను అడిగి తెలుసుకున్నారు. వేసవి సమీపిస్తున్న దృష్ట్యా దొంగతనాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. నేరాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో గస్తీని పెంచాలని తెలిపారు. దొంగతనాల కట్టడితో పాటు చోరీ సొత్తు రికవరీపై దృష్టి సారించాలన్నారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులకు సంబంధించి ఫిర్యాదులు అందిన వెంటనే కేసులు నమోదు చేసి సత్వర న్యాయం జరిగేలా చూడాలని వివరించారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సైబర్ నేరాల బాధితులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. రహదారులపై నేర, ప్రమాదాల నియంత్రణకు హైవే మొబైల్స్ నిరంతర గస్తీ నిర్వహించాలని చెప్పారు. మత్తు పదార్థాల విక్రయాలు, అక్రమ రవాణాను కట్టడి చేయాలని పేర్కొన్నారు. ప్రజా జీవనానికి భంగం కలిగించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని, ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని స్పష్టం చేశారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పీపీ, ఏపీపీల కేసుల విచారణలో ఎదురయ్యే సవాళ్లు, సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం ఏపీపీ కేధారనాథ్‌ను ఎస్పీ సత్కరించారు. ఇటీవల అకాల మరణం చెందిన ఆత్మకూరు సీఐ నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. సమావేశంలో ఏఎస్పీలు డి.హిమవతి, ప్రసాద్, శ్రీనివాసరావు, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

మద్దతు ధరకే శనగల కొనుగోలు



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

చేజర్ల : ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే మార్క్‌ఫెడ్ ద్వారా శనగలు కొనుగోలు చేస్తున్నట్లు ఏపీ మార్క్‌ఫెడ్, నాఫెడ్ మార్కెటింగ్ మేనేజర్ పవన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. స్థానిక సొసైటీ కేంద్రంలో రైతులకు శనివారం ఆయన అవగాహన కల్పించారు. క్వింటా రూ.5,335లకే నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. రైతుభరోసా కేంద్రాలను దాటి వెళ్లకుండా రైతుల వద్ద నుంచి మాత్రమే కొనుగోలు చేస్తున్నామన్నారు. చిన్న, సన్నకారు రైతులకు ప్రాధాన్యం కల్పిస్తున్నామని, కొనుగోలు చేసిన 15 రోజుల్లోగా నేరుగా ఖాతాల్లోకి డబ్బులు జమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సొసైటీ అధ్యక్షుడు బూదర్ల వీరరాఘవరెడ్డి, సిబ్బంది టి.వేణు, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులను నేడూ చెల్లించొచ్చు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): విద్యుత్ బిల్లులను ఆదివారం చెల్లించొచ్చని ఎస్పీడీసీఎల్ జిల్లా సర్కిల్ ఎస్‌ఈ వెంకటసుబ్బయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు యథావిధిగా పనిచేయనున్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నిమ్మధరలు

పొదలకూరు (కిలో)

పెద్దవి: రూ.	85
సన్నవి: రూ.	75
పండ్లు: రూ.	30

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు



బ్రాయిలర్: రూ.126
లేయర్ రూ.75
బ్రాయిలర్ చికెన్: రూ.220
స్కిన్‌లెస్ చికెన్: రూ.244
లేయర్ చికెన్: రూ.128

గెలుపు కోసం కుట్ర రాజకీయాలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రసన్న

కోవూరు(విడవలూరు) : చంద్రబాబు రాజకీయ జీవితమే కుట్రలు, కుతంత్రాలతో పెనవేసుకుని ఉందని, గెలుపు కోసం దొడ్డిదారిన తమ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి మరోసారి నిరూపించుకున్నారని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ధ్వజమెత్తారు. విడవలూరు మండలం రామతీర్థంలో శనివారం ఆయన మాట్లాడారు. ప్రజాబలాన్ని కాకుండా, డబ్బును నమ్ముకుని రాజకీయాలు చేస్తూ టీడీపీ పుంజుకుంటోందని చెప్పడం విడ్డూరమన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ టీడీపీకి ఘోర పరాభవం తప్పదని ధీమా వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీకి వ్యతిరేకంగా వ్యవహరించిన ఎమ్మెల్యేలను తమ అధిష్టానం సస్పెండ్ చేసిందని, అయితే టీడీపీకి వ్యతిరేకంగా వ్యవహరించిన నలుగురు ఎమ్మెల్యేలను ఎందుకు సస్పెండ్ చేయడం లేదో చెప్పాలని ప్రశ్నించారు. ప్రజాబలం ఉన్నంత వరకు జగన్‌మోహన్‌రెడ్డిని ఎవరూ ఏమీ చేయలేరని, ఇప్పటికైనా చంద్రబాబు పగటి కలలు కనడం మానుకోవాలని హితవు పలికారు.

సండే క్లాసిఫైడ్స్ సాక్షి



EDUCATION

DIRECT FINAL YEAR
■Last Chance:10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA.Regular/lateral entry.9381287629 [T-4108]

HOME TUTION
■ Chowdari's Software Program From IT Industry Experts We Provide Personal training for C, C++. Java, Oracle, HTML, CSS, JS, Dev Ops AWS & AZURE with 100% Job Assistance. Contact: 96527 87849 [N-1226226]

TRAINING
■సుముహూర్తం ఈవెంట్స్ నందు స్త్రీ అభ్యర్థులకు ఉచితంగా వీడియో ఎడిటింగ్ ట్రైనింగ్ ఇచ్చి, ఉద్యోగ అవకాశం కూడా కలుగజేయబడును. సంప్ర: 81848 08480. [NA-3090]

REAL ESTATE
■అంకణం 55వేల నుండి 3లక్షల వరకు నెల్లూరు చుట్టుప్రక్కల ప్లాట్లు అమ్మబడును. NTR నగర్ హైవే దగ్గర 2BHKఇల్లు 67లక్షలకు అమ్మబడును. లోన్ కలదు. సంప్ర : 90147 85919. [NA-10488]

■ప్లాట్లు కొనబడును. నెల్లూరులోని ఆదిత్య, అపోలో, ద్వారకామయి, జనచైతన్య, MG బ్రదర్స్ మరియు ఇతర లేఅవుట్‌ల లోని ప్లాట్లు కొనబడును. 93464 48054, 79812 46665. [N-1227218]

■నెల్లూరు ఉస్మాన్‌సాహెబ్‌పేట కోదండరామపురం మహాలక్ష్మిగుడి వీధిలో 20 అం॥ల ఖాళీ స్థలం అమ్మబడును. హరనాథపురంలో ఇండ్ల ప్లాట్లు కొన,అమ్మదలచిన 9949701555,9177708555. [NA-21862]

■నెల్లూరు ఇరుగాళమ్మగుడి, రవీంద్రనగర్, నేతాజీ నగర్‌లలో SHOP SITES అమ్మబడును. పడారుపల్లి,బుజబుజనెల్లూరు,కాకుటూరు,ధనలక్ష్మీపురం ఏరియాలలో ప్లాట్స్ అమ్మాలన్నా, కొన్నాలన్నా. సంప్ర: MNR LANDS, నెల్లూరు. 83098 85522. [NA-5106]

■MVR రియల్‌ఎస్టేట్ వారి క్లియర్ టైటిల్. రామాయపట్నం పోర్టు, విమానాశ్రయం, ఇండస్ట్రీ హబ్, NRIలు ఎక్కువగా ఇన్వెస్ట్ చేస్తున్న ప్రాంతంలో NH-16హైవే వీరేపల్లి మోడల్ స్కూల్కి ఎదురుగా తక్కువలో ఇండ్ల & కమర్షియల్ ప్లాట్స్ కలవు.9885184207, 9849000978 [G-6335]

■నెల్లూరు మాగుంట లేవుట్‌లో కమర్షియల్, రెసిడెన్షియల్ ప్లాట్లు,కింగ్‌కోర్టులే అవుట్‌లో ప్లాట్లు, శ్రీహరినగర్, లెక్చరర్స్ కాలనీ, ఇస్కాన్ సిటీ నగరంలోని అన్ని ఏరియాలలో పెద్ద ప్రాపర్టీలు మరియుతడ,అక్కంపేట, ముత్తుకూరుకృష్ణపట్నం పోర్టు దగ్గర 50 నుండి 100 ఎకరములు పొలాలు కొనదలచిన,అమ్మదలచినసంప్ర: 93471 13459. [NA-10472]

■నెల్లూరు నగర కార్పొరేషన్ పరిధిలో మరియు నెల్లూరికి అన్ని వైపులా NUDA అప్రూవ్డ్ ప్లాట్స్ అమ్మకమునకు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంక్ లోన్ కలదు. సంప్ర: 96526 67237. [NA-21861]

■జొన్నవాడ రోడ్డు బొల్లినేని హౌసింగ్ ప్రాజెక్టుకు సమీపంలోని ప్లానెట్-9 లేఅవుట్‌లో ప్లాట్లు కలవు. అంకణం ధర: 90,000/-. వివరాలకు సంప్రదించండి. 93909 97882 [NA-10496]

■సూళ్లూరుపేట అపాచీ దగ్గర NH-5 ఫేసింగ్ 150 అంకణాల కమర్షియల్ స్థలం కలదు. అంకణం ధర : రూ. 1,50,000/-. వివరాలకు సంప్రదించండి. సెల్ : 93909 97882. [NA-10495]

■నెల్లూరు చిల్డ్రన్స్ పార్క్ రోడ్ 3వ వీధిలో 15 అం॥ ప్లాట్ అమ్మబడును. 4 గ్రూప్ హౌస్‌లు బుకింగ్ జరుగుచున్నవి. ముత్తుకూరులో 750 అం॥ ప్లాట్ అమ్మకం /లీజ్. సెల్: 63021 57915 [N-1226234]

■NUDA Aproved Plots NH-5 క్రిష్ణపట్నం పోర్టురోడ్ జంక్షన్ నందు హౌస్ ప్లాట్లు అమ్మకానికి కలవు. వివరములకు సంప్రదించండి: 94410 04240, 89776 66665. [NA-1511]

■గూడూరు చిల్లకూరు బైపాస్ దగ్గరలో ఆనందవిహార్ మెగా వెంచర్స్ నుండి అప్రూవ్డ్ లేఔట్ లో అంకణం కేవలం 45,000/- మాత్రమే అన్ని వసతులతో ఇల్లు కట్టుకొనుటకు సంప్ర: 7661942666, 8639975344 [H-796738]

■BVనగర్ సంఘమిత్ర స్కూల్ దగ్గర 26 అం॥ ప్లాటు మరియు నెల్లూరు పరమేశ్వరినగర్‌లో 36 అం॥ల ఖాళీ స్థలం మరియు బుచ్చి దగ్గర బాంబే రోడ్డు భవిష్యనిధి లేఔవుట్ నదు 36 అం॥ ప్లాటు అమ్మబడును. 99088 79397. [NA-21883]

■కాకుపల్లి,సింధూ,తపోవన్ ప్లాట్ నెం. 2,3,4. PALM Cost ప్లాట్ నెం.77, బాలాజీనస్ సిటీ ప్లాట్ నెం.7,M.K. లే అవుట్‌లో ప్లాట్ నెం. 19, గుండ్ల పాళెం మెయిన్‌రోడ్డు ప్లాట్ అమ్మబడును. సంప్రదించండి: 98664 10052. [N-1227214]

■ఐశ్వర్య గ్రీన్ సిటీ, వరికొండ గ్రామం, తోటపల్లి గూడూరు మండలం. S.No.280/1A, 280/1C & 280/1D LAP:1105/0001/NUDA /2023. ప్లాట్స్ అమ్మకమునకు కలవు. వివరములకు సంప్రదించండి: AKM మార్కెటింగ్. సెల్ నెంబర్లు: 83099 90470, 76800 27888, 99965 41999. [NA-5443]

FLAT FOR SALE
■Newly Constructed 2BHK Flats for sale in Iskon city Nellore, Ready to move Owner Ph: 8142961601 [HA-57515]

■నెల్లూరులోని పెద్దచెరుకూరు (అల్లీపురం, సిరి గార్డెన్) నందు అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ అమ్మబడును. లోన్ సౌకర్యం కలదు. సంప్ర: మర్రి శీనయ్య.97019 04999, 93913 06399. [NA-5441]

■నెల్లూరు సిటీ అపోలో ఆసుపత్రికి దగ్గర, హరనాథపురం నందు 3BHK అల్ట్రా ప్రీమియం ఫ్లాట్స్ (మొత్తం 5ఫ్లోర్లు, ఒక్కొక్క ఫ్లోర్‌కి ఒక్క ఫ్లాట్ మాత్రమే) అమ్మకమునకు కలవు. పృథ్వి డెవలపర్స్. 9959243663 [G-590]

HOUSE FOR SALE
■నెల్లూరు మూలాపేట పెద్దిరాజావారివీధి (అంకమ్మ గుడి వీధి)లో 8 1/2 అం॥ మిద్దెఇల్లు 11 అం॥ రేకుల ఇల్లు ఒకటిగా/ విడివిడిగా అమ్మకం. సంప్ర: 90324 85255. [NA-2427]

■నెల్లూరు లక్ష్మీపురం శెట్టిగుంట రోడ్డులో నార్త్ ఫేసింగ్ కలిగిన 8అం॥స్థలంలో 24 అం॥ కట్టుబడి గల ఇల్లు, మైపాడు రోడ్డు 3వ, 4వ మైలులో 1, 2 బెడ్‌రూమ్స్‌ఇల్లులు అమ్మబడును. 99088 79397. [NA-21882]

■మైపాడు రోడ్డు 1వ మైలు నుండి 4వ మైలు వరకు 62లక్షలు నుండి 1.50లక్షలు వరకు సింగిల్ బెడ్‌రూమ్ / 2బెడ్‌రూమ్ న్యూహౌసెస్ అమ్మబడును. సంప్రదించండి: 9908879397. [NA-21800]

PLOT FOR SALE
■మాగుంట లేవుట్ లెక్చరర్ కాలని ప్రక్కన 12అం॥ ప్లాట్ అమ్మబడును. 12అడుగుల రోడ్డు ఫేస్ కలదు. 1 అంకణం రేటు: 4.20 లక్షలు. సంప్రదించండి: 88863 58177. [N-1226127]

LAND FOR SALE
■For Sale 163 Acres Single-Bit prime Land, Clear Title, Road-facing. Close to Vijayawada - Nagpur Expressway, Excellent Environment for Living, Business and agriculture, High iron soil. Nawabpet(V), Chityala(M), Bhupalpally(D). Contact : 7675868777, 9390085828. info@amodagroup.com [HA-26365]

■పొలము అమ్మబడును. మాగాణి పొలము 2 పంటలు పండేది, 12 ఎకరములు పొలము కాలాయపాళెం గ్రామం దగ్గర, (చేజర్ల మండలం, నెల్లూరుజిల్లా)అమ్మబడును.సంప్ర:9490769805 [NA-10471]

RENT / LEASE
■ Simhapuri: Posh Locality, High-end Guesthouse for Rent/ Lese, Prime Location Rameshreddy Nagar, Fully Furnished 6 BR Duplex Bungalow, 6 TVs with DTH, 7 AC's, 3 Car Parking, Servant Quarter with Terrace, Wardrobes, Kitchen, Dining Hall, Two Lounges with Leather Sofas, with Crockery, Bed & Bath Linen Etc., Ready to Use. 8074716544. [T-9152]

TO-LET
■ Commercial Space for Offices/Clinics. Opp. Appollo Hospital Emergency Gate, 1100Sq.ft. Contact: 62813 27220. [N-1226132]

■ Tolet (Commercial Hospital For Rent, Pogathota, S2 Complex Road, Nellore. Contact: 98495 21508. [NA-10489]

■ Require Independent House with 4-5 Bedrooms for residence purpose in Dargamitta/Maguntalayout/ in any decent colony area. Contact: 92487 40050. [NA-627]

■2BHK rent F-303 Vaishnavi Palace Ramalingapuram Nellore for Rs12000/ Con: 7337001044; 7382110946 [WB-56350]

■టెక్కేమిట్ట, నలందా అపార్ట్‌మెంటు వెనుక వైపు శ్రీనివాస అపార్ట్‌మెంట్ నందు 1 ఫ్లోర్ లో 2BHK ఫ్లాట్ అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 93471 00725, 99858 72495. [NA-21864]

■నెల్లూరు మూలాపేట, రామయ్యబడి ఎదురుగా సుమ బెంగుళూరు బేకరి మిద్దెపైన 3 షాపులు బాడుగకు కలవు (Upstairs). ఒక్కొక్క షాపు: 119Sft . సంప్ర: 91772 63823. [NA-10498]

■నెల్లూరు కాపువీధిలో దేవిరెడ్డి వారి వీధిలో కొత్త ఇల్లు గ్రౌండ్ ఫ్లోర్ మార్బుల్స్ కూడిన సింగిల్ బెడ్ రూం ఆటాచ్ బాత్‌రూం కలదు. వివరాలకు సంప్ర: 94404 02997. [NA-21888]

■నెల్లూరు, హరనాథపురం, 2వ వీధిలో 2 BHK మరియు 1BHK ఇల్లు బాడుగకు ఇవ్వబడును. వివరాలకు సంప్రదించండి. సెల్: 90306 50916. [NA-21886]

■కావలి D.No.10-39-9, జనతాపేట నార్త్, 1వ లైను,1వక్రాస్‌రోడ్, గ్రౌండ్‌ఫ్లోర్ అన్ని సౌకర్యములు గల ఇల్లు బాడుగకు ఇవ్వబడును. శాఖాహారులకు ప్రాధాన్యత ఇవ్వబడును. 94405 40051. [NA-5457]

■బుజబుజనెల్లూరు దగ్గర ఆఫీసు, గోడౌన్ మరియు వాచ్‌మెన్ రూముతో కలిపి బాడుకు ఇవ్వబడును. వివరములకు సంప్రదించండి. సెల్ : 90105 59955. [NA-10490]

■గోడౌనుకు, స్టాక్ పాయింట్స్‌కు, మన్యు ఫాక్చరింగ్ యూనిట్స్‌కు అనుకూలమైన 2 గోడౌన్స్ (1800sft, 1300sft) నెల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో బాడుగకు కలవు. సంప్ర: 98668 06699. [NA-630]

■వేదాయపాళెంసెంటర్, మెయిన్ రోడ్, ఈస్ట్ ఫేసింగ్, 2 BHK హౌస్, కోచింగ్ సెంటర్/ఆఫీస్/గోడౌన్ షాప్స్ (1/2) అద్దెకు ఇవ్వబడును ఫోన్: 8500129223. [WB-52592]

■డా॥ఎన్.శ్రీనివాసులు రెడ్డి, ఇందిరామనార్ అపార్ట్‌మెంట్, 3వ ఫ్లోర్, 3BHK ఫ్లాట్ (2400 Sqft) టెక్కె మిట్ట, ఇండేన్ గ్యాస్ లేన్, OPP: కస్తూరి దేవి విద్యాలయం, నెల్లూరు. డాక్టర్స్ మరియు ఎంప్లాయీస్‌కు మాత్రమే అద్దెకు ఇవ్వబడును. సెల్: 90304 21848, 93910 24035 [L-795071]

SERVICES
■బుజ్జీస్ బ్యూటీపార్లర్ Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్పైన్ మా ప్రత్యేకత. సంప్రదించండి.: 2347011. [NA-5112]

■Vision Screens, Decors & Services. కర్టెన్స్, మెయిన్ డోర్స్, క్యాట్స్ మరియు అన్ని రకముల ఉడ్ వర్క్స్ చేయబడును. వివరాలకు సంప్ర: 91609 42843. [NA-21877]

BUSINESS OFFER
■అద్భుతమైన ఆదాయ అవకాశం. అనుభవం మరియు ఉన్నత విద్య అవసరం లేదు. మీ సమయాన్ని కేటాయించు నిజాయితీగా కష్టపడి పనిచేసేవారు కావలెను. ✆ 9032707715. [T-190260]

■ స్త్రీ/పు తగిన పెట్టుబడితో మీ ఏరియాలో ఇంటి వద్దే కుటీర పరిశ్రమ/ ఈ కామర్స్ నిర్వహింపు ప్రతినెల ఫిక్స్‌డ్/అన్‌లిమిటెడ్ సంపాదన పొందండి. Ph: 8125560879/ 7013544075 [H-793000]

డిస్ట్రిబ్యూటర్స్ కావలెను
■ఎక్కువవరద మెషిన్‌తోవచ్చే TDS, ఆల్కలైన్, AO, - ORPలతో కూడిన మంచి నీటిని చాలా తక్కువదర ప్రొడక్టుతో ప్రతింట్లోకీ ఇచ్చేందుకు డీలర్స్ కావాలి. ✆ 77993 57879 [O-759018]

FOR SALES
■నెల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో రన్నింగ్ కండిషన్‌లో వున్న 2PVC పైప్స్ మాన్యుఫాక్చరింగ్ మిషన్స్ అమ్మకమునకు కలవు. వివరములకు సంప్రదించండి : 93989 94949, 98668 06699. [NA-631]

OLD AGE HOME
■శ్రీ సాయి వృద్ధాశ్రమం, వృద్ధులకు, బెడ్ పేషంట్లకు వసతి, మానసిక వికలాంగులకు ఎటువంటి వారికైనా డాక్టరుచే పూర్తి సేవలు చేయబడును. 77803 60479, 86862 04499. [NA-21887]

RHEUMATOLOGY
■డా.పి.వి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలజిస్ట్-కీళ్లవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజి సెంటర్,Opp. SBH Bank, జయనగర్, తిరుపతి,9391344644, 9704582045. [T-1104]

TAILORING
■మీకు టైలరింగ్ వచ్చా! మీ ఇంటి వద్దే ! మిషన్ కల్గి ఉండి 9-16వేల వరకు సంపాదన. మా ఫ్యాక్టరీలో నైటీలు, నైట్ దుస్తులు కుట్టవలెను. హోల్‌సేల్‌గాఅమ్మకోవచ్చు.సంప్ర.9440840514 [NA-11393]

WANTED
■Wanted Female Receptionist & Male Fitness Trainer. Contact: 90301 11935, 90300 21983. [NA-21880]

■Aditya Birla Health Insurance Comany Wanted Agency Manager. Qlf: Any Degree. Age:32 Yrs below(M/F) Min. 1yr Sales Exp. Sly: Min 3L per Annum. Cont: 94903 28129. [NA-21884]

■A Computer Institute required Faculty to teach JAVA, Python, MS-Office, Tally, Exp: 2-3 yrs in respected subjects. Having good teaching knowledge. 99499 21480. [NA-2817]

■Require Front Office Manager in Overseas Education Services. Having an Excellent knowledge in MS-Office, Leadership qualities & Communication. 99899 50699. [NA-2818]

■Wanted Female Tally Accountant (Freshers also) for Viranchi Marketing and Communications. Contact : 97019 55118, 92464 31118. [NA-21870]

■Wanted Good looking girl for receptionist with computer knowledge. Any Degree. Con: JB Facilites Management Services. B.V.Nagar, NLR. Slry: 15K. 95055 45829. [NA-21871]

■Wanted Staff OYSTER Int. School - All Jobs & Commission basis PRO's apply at jobsatoyster @gmail.com . Ct : 94941 98222 [V- 461]

■Wanted 1) PRIMARY ENGLISH TEACHER - Female (Salary:10K-14K) 2) KINDER GARTEN TEACHER - Female (Salary:8K-10K) for a School in Balaji Nagar. Contact: 76600 00902,99599 14561 [NA-645]

■URGENT REQUIREMENT AT GUDUR for Manufacturing Company. Drivers-05, Fitters-12, Welder-12 and Business Development Associate-10 (Any Graduate). Please Mail us at : job.gdrp@gmail.com [N-1226002]

■విజయవాడలో ప్రముఖ హాస్టల్ ఆఫీసర్ వృద్ధులు, బెడ్‌పేషంట్ లను వారి ఇంటి వద్దే చూసుకొనుటకు కేర్‌టేకర్స్ M/F కావలెను. జీతం 15-20K వసతి+భోజనం✆ 94942 25282, 72070 72559 [B-970]

■ఇంటి దగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000-20,000 వరకు జీతం మరిన్ని వివరాలకై. 9063132743 [G-795264]

■ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ ఇన్సెంటివ్స్, ✆ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-795268]

■జిరాక్స్ షాపు నందు పని చేయుటకు కంప్యూటర్ అనుభవం ఉన్న యువకులు కావలెను. వివరము లకు సంప్రదించండి: 91607 11788. [NA-5433]

■నెల్లూరులో INTERNET CABLE WORK హెల్పర్స్ & Technicians కావలెను. Salary : 12000 - 16000. Contact : 99633 86499. [NA-5459]

■బుచ్చిరెడ్డిపాళెంలోని Airtel ఆఫీసు నందు పని చేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. జీతం + ఇన్సెంటివ్, బైక్, స్మార్ట్‌ఫోన్ తప్పనిసరి. సెల్: 90302 00403. [N-785420]

■హైస్కూల్ All Subject టీచర్లు, 1to 5 టీచర్లు, నర్సరీటీచర్లు,డ్రైవర్లు, క్లీనర్ కావలెను. శ్రీ బాలాజీ విద్యామందిర్, నరుకూరు (గ్రా). TP గూడూరు (మం), నెల్లూరు జిల్లా. 88858 62960. [NA-21885]

■అకౌంట్ సెక్షన్‌కు అనుభవం ఉన్న (MS Office, Excel) తెలిసిన లేడీస్ కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 94454 54786. 93986 44232. [NA-21879]

■అమ్మ ఆయుర్వేద హాస్పిటల్ నందు HR మార్కెటింగ్ మేనేజర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, టీం లీడర్స్,టెలికాలర్స్,రిసెప్షనిస్ట్,PRO,CRO, ఆయా కావలెను.Q:10-PG,Sal:8k-20k. 89198 65981. [NA-2819]

■నెల్లూరు, కోవూరు పరిసర ప్రాంతాలలో పని చేయుటకు ASO, సెక్యూరిటీలు కావలెను. భోజనం ఫ్రీ. సెల్: 80083 59490. 87904 09528. [NA-5460]

■నెల్లూరు, హరనాథపురం మెయిన్ రోడ్డులో AMR పెట్రోల్ బంక్ నందు డే & నైట్ షిఫ్ట్‌లో పని చేయుటకు యువతి/యువకులు కావలెను. సంప్ర : 89852 64143, 94947 97343. [NA-5462]

■కావలెను : అనుభవం కలిగిన హోటల్ స్టాఫ్ మరియు సప్లయర్స్, పార్సిల్ స్టాఫ్, సూపర్‌వైజర్స్ కావలెను. శ్రీ దుర్గా హోటల్. 95507 10248, 94406 44847. [NA-5116]

■వంటకు ఇంటి దగ్గర, నెల్లూరు టౌన్ (రాజరాజేశ్వరి గుడి దగ్గర) సహాయకురాలు (Assistant) Partime or Full time కావలెను. సెల్: 94407 05407. [NA-21878]

■మా PTG పెట్రోల్ బంక్ నందు పని చేయుటకు పంప్ బాయ్స్ కావలెను. జీతం : 14,000/-. ఆసక్తి గల వారు సంప్రదించండి. సెల్ : 99499 66767, 79812 56333. [N-1226230]

■నెల్లూరు వంటపాళెంలోని ప్రముఖ ఆయిల్ కంపెనీలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గం॥ డ్యూటీ, జీతం: 15,000/-. ఫ్రీ రూం. PF, ESI కలదు. సెల్: 89594 44086. [NA-21869]

■నెల్లూరు టౌన్‌లో ప్రముఖ మెడికల్ షాపులో పని చేయుటకు అనుభవం కలిగిన బాయ్స్ / గర్ల్స్ వెంటనే కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్ : 75698 97700. [NA-21873]

■హెవీ మోటార్ వెహికల్ డ్రైవర్లు కావలెను. 7 సం॥ అనుభవం కల వారు, మరియు లైట్ వెహికల్ డ్రైవర్లు కావలెను. 3 సం॥ అనుభవం. శ్రీ దుర్గా ఫుడ్స్, నెల్లూరు. సెల్ : 95050 79017. [NA-5113]

■నెల్లూరు డైక్‌స్ఏరేడ్స్ రోడ్డులోని ప్రముఖ ఆక్వా కంపెనీలో పని చేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ మరియు ఆఫీస్ అసిస్టెంట్ కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 89400 44875. [NA-5455]

■శ్రీ మ్యారేజ్ కన్సల్టెన్సీ నందు పని చేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. అడ్రస్సు: కొండాయపాళెం గేట్ ఎదురు వీధి, నెల్లూరు. వివరాలకు సంప్ర: 88855 67277, 89850 48177. [NA-5454]

■నెల్లూరు ఏరియాలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. జీతం:13,000/- ఫ్రీ రూమ్, వీక్లీ ఆఫ్ కలదు. వివరాలకు సంప్రదించండి. సెల్ : 86395 08437. [NA-10493]

■మా సంస్థలో పని చేయుటకు 2 వీలర్ కలిగిన మహిళలు/పురుష అభ్యర్థులు కావలెను. జీతం: 20,000/-.సంప్ర:DPఎంటర్‌ప్రైజెస్, మాగుంట లేఅవుట్, నెల్లూరు. సెల్: 74162 30509 [NA-10494]

■ప్రముఖ సెక్యూరిటీ కంపెనీలో పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డులు కావలెను. అర్హతలున్నవారి జీతం+ఫ్రీ రూం, సౌకర్యం ✆ 96768 01983, 99594 54050 [B-786538]

■అతి తక్కువ పెట్టుబడితో కంపెనీ నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి కొత్తరికార్డ్స్ వ్రాసి నందుకు వారంవారం అధిక ఆదాయం పొందండి. వివరాలకు ఫోన్ చేయండి. 7730899503 [G-530]

■ప్రముఖ బ్లడ్‌బ్యాంక్‌నకు బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, PRO's, రిసెప్షనిస్టులు కావలెను. Bio Date with Photo on Whatsapp✆ 87908 16899 [B-1234684]

■VL మాన్యుఫాక్చరర్స్ నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, ఆఫీస్ ఇంచార్జి, ITI ఎలక్ట్రీషియన్ కావలెను. 6309241148, 9154011977 [G-6400]

■VARSHITHA FINANCIERS (D.S.A) C.V.& Car Loans నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సం॥ ✆ 93906 50048, 99591 80161. [O-787042]

■VIP's ఇంట్లో పేషెంట్‌ను చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు అర్జెంటుగా కావలెను.ఆయా,వార్డ్ బాయ్స్ నర్సులు, వంటవారు, RMP. Dr. Q:5th-డిగ్రీ, 10-30వేలు జీతం. భో-రూం ఫ్రీ. Hyd. 7993583999 [NA-1124]

■హైదరాబాద్ వృద్ధాశ్రమంలో పనికు రెసి॥ టేకర్ టీచర్స్, రెసి॥ వంటవారు (వ. 35సం॥ ఆపైన) & ఆయాలు కావలెను. మంచి జీతం ఫ్రీ వసతి, భోజన సదుపాయం. సంప్ర: Ph: 9700006699, 7981467036. [H-793538]

■పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషకుకు స్త్రీలు, కావలెను. సంప్ర:: 9391912949, 040-40123376. [H-792834]

■నెల్లూరు నగరంలోని వేదాయపాళెంలో ఉన్న మా గృహము నందు వంట చేయుటకు అనుభవం కలిగి వెజ్ మరియు నాన్‌వెజ్ వంటకాలు చేయకలిగిన వంట మనిషి కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్ : 83747 49678 [NA-5463]

■లక్ష్మీ ట్రేడర్స్, అభ్యుల వారివీధి, నెల్లూరు నందు బేకరి సామాను సేల్స్ మరియు డెలివరి చేయుటకు సేల్స్ నందు అనుభవం గల వ్యక్తి కావలెను. ఆటో డ్రైవింగ్ వచ్చి ఉండవలెను. జీతం: 16000/-. సంప్ర: 94402 75640. [NA-646]

■MEGA GROUP MAN POWER & Security సంస్థ విస్తరణలో భాగంగా AP & TS లలో జిల్లా వారీగా ఈ ఫీల్డ్‌లో అనుభవమున్న వారికి ఫ్రాంఛైజ్ ఇవ్వబడును. (పెట్టుబడి లేదు). సెల్ : 70326 10569, 70831 25169. [NA-5449]

■1.అకౌంటెంట్ - అర్హత: B.Com లేదా ఏదైనా Financial సేవల్లో డిగ్రీ. Tally నందు అనుభవం తప్పనిసరిగా ఉండాలి. 2. లోడింగ్ సూపర్‌వైజర్ కావలెను. ఉద్యోగ స్థలం: Classic Print N Pack, మనుబోలు, సూపర్‌గ్రిడ్ దగ్గర, ఇండియన్ ఆయిల్ బంక్ వెనుక, నెల్లూరు జిల్లా. 81428 96666. [NA-5461]

■1.నెల్లూరు సిటీలో ప్రముఖ సంస్థ నందు పని చేయుటకు 40 సం॥లోపు (జంట్స్) స్టాఫ్ కావలెను. 2. స్టాఫ్ అసిస్టెంట్స్ 10 మంది, 3. మార్కెటింగ్ స్టాఫ్ 10 మంది, 4. ఆటీటర్ ఆఫీసు నందు పని చేసే అకౌంటెంట్స్ 5 మంది కావలెను. సంప్ర : 94942 88807 [NA-21865]

■నెల్లూరు నగరంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పని చేయుటకు అనుభవజ్ఞులైన సైట్ సూపర్‌వైజర్ - 5 మంది, అకౌంటెంట్స్ - 5 మంది కావలెను. అభ్యర్థులు పూర్తి బయోడేటా, ఆధార్ కార్డు మరియు పాన్ కార్డు జెరాక్స్ కాపీలతో సంప్రదించగలరు. 94942 88807 [NA-21866]

■సేల్స్‌మెన్, బిల్లింగ్ స్టాఫ్: నెల్లూరులోని ప్రముఖ జ్యూయలరీ షోరూంలో పని చేయుటకు 35 సం॥ లోపు ఇంటర్ చదివి అనుభవం గల వారు సేల్స్‌మెన్, కంప్యూటర్ నాలెడ్జ్ గల వారు బిల్లింగ్ కౌంటర్‌కు కావలెను. ఆకర్షణీయమైన జీతం, ఇన్సెంటివ్స్. 93921 93680, 0861 2308440 [NA-2439]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించి పెద్ద ప్రత్యుత్తరించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకోబడును.
ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.